


### కుర్లి లలితమ్మ నేత్రదానం

# ఇద్దరు అంధులకు చూపు..

**పులివెందుల డిసెంబర్ 3 ప్రభాత వార్త :**

పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన కుర్లి లలితమ్మ (72 సంవత్సరాలు) మరణించడంతో ఆమె కుమారుడు మధుసూదన్ రెడ్డి,కోడలు లక్ష్మి తులసి,కుమార్తెలు చంద్రకళ, లక్ష్మీదేవి,తమ్ముడు గంగిరెడ్డి, భాస్కర్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ తో కలిసి మృతురాలి స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వం తో బాధ పడుతూ ఈ ప్రపంచాన్ని చూడలేక పోతున్న ఇద్దరు అంధులకు చూపు ఇచ్చి మరణించిన కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి నేత్ర దానం చేసేందుకు 9966509364 కి సమాచారం ఇవ్వవలసినది గా ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు రవీంద్రారెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.




# జిల్లా క్రీడా ప్రధికార సంస్థ పట్ల మంత్రి సమీక్ష

**రాయచోటి, డిసెంబర్ 02 ప్రభాతవార్త**

పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు మంగళవారం రాయచోటిలో జిల్లా క్రీడాభివృద్ధికి సంబంధించిన కీలక విషయాలపై డిఎస్డిఓ, డిఎస్ఏ చంద్రశేఖర్ తో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాయచోటి మదనపల్లి రోడ్డులో డీఎస్ఏ అన్నమయ్య జిల్లాకు మల్టీ ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం కోసం 3 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు ప్రతిపాదనకు మంత్రికి వివరించారు. జిల్లాలో ఇండోర్ స్పోర్ట్స్ కు మౌలిక సదుపాయాల అభివృద్ధి అత్యవసర అని మంత్రికి తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో అందుబాటులో ఉన్న పరిమిత సదుపాయాలు, అవసరాలు మరియు అభివృద్ధి ప్రతిపాదనలు సమగ్రంగా వివరించారు. డీఎస్ఏ క్రికెట్ గ్రౌండ్, ఇండోర్ సదుపాయాలు, రన్నింగ్ ట్రాక్ మరియు ఇతర క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి అవసరమైన నిధులు పై చర్చ జరిగింది. ఈ భూమి అభివృద్ధికి ప్రభుత్వం సహాయం కోరారు. జిల్లా క్రీడా కార్యక్రమాలు మరియు సమస్యలు డీఎస్ఎలో ఖాళీగా ఉన్న కోచ్ పోస్టులు, కార్యాలయ సిబ్బంది కొరత, నిధుల లభ్యత లోపం వంటి సమస్యలను వివరించారు. రాబోయే రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాల నిర్వహణ పై కూడా చర్చ జరిగింది. జిల్లాలో క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అభ్యర్థించిన భూమి కేటాయింపు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు డిఎస్ఏ సమస్యల పరిష్కారం పై సానుకూలంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



మంత్రి రాంప్రసాద్ రెడ్డికి వివరిస్తున్న డిఎస్ఏ చంద్రశేఖర్

# మరో బస్సు ప్రమాదం..

- హరిత ట్రావెల్స్ బస్సు కర్ణాటకలో బోల్తా
- ఓ మహిళ మృతి, 10 మందికి పైగా గాయాలు

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

బెంగళూరు వెళ్తుండగా ఆంధ్ర-కర్ణాటక బార్డర్‌లోని మంచినీళ్ల కోట వద్ద డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కడప హరిత ట్రావెల్స్ బస్సు మంగళవారం కడప నుంచి బెంగళూరుకు బయలుదేరి కర్ణాటక బార్డర్ లోని మంచినీళ్ల కోట వద్ద ఈ ప్రమాదం జరగడంతో ఓ మహిళ మృతి చెందగా 10 మందికి పైగా గాయపడ్డారు. మృతి చెందిన మహిళ ప్రొద్దుటూరుకు చెందిన అనిత(58)గా గుర్తించారు. పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వివిధ ఆసుపత్రులకు తరలించడం జరిగింది. గాయపడ్డ వారు కడప, రాయచోటి, బెంగళూరుకు చెందిన వారు. తీవ్రంగా గాయపడ్డ పలువురిలో నలుగురిని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# పల్లెకు పాకిన జిల్లా కేంద్రం సాధన ఉద్యమం

### నేడు రెండు నియోజకవర్గాల జనసేన నేతల ప్రదర్శన



వైబియన్ పల్లెలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని నిన దీస్తున్న మహిళలు

**రాజంపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

రాజంపేట జిల్లా సాధన ఉద్యమం పల్లెకు కూడా పాకింది. ఊరురా జిల్లా ఉద్యమానికి సంబంధించి మహిళలు సిద్ధం కావాలని సాధన కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో రాజపేట మండలం ఎగువ బసినాయుడుగారి పల్లెలో మంగళవారం మహిళలు ప్లే కార్డులతో రాజంపేట జిల్లా సీఎం చేయాలని నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మహిళలు డిమాండ్ చేశారు. మాజీ తెలుగుదేశం మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రజలందరూ ముక్తకంఠంతో రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మీనారాయణ, పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, చల్లా సుధాకర్, మేడికొండ రవి, సురేష్, మహదేవయ్య, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు. నేడు జనసేన పాదయాత్ర రాజంపేటలో జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన నేతలు నేడు రాజంపేటలో శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించనున్నారు. స్థానిక పాత బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేయాలని నిర్ణయించారు.ఈ మేరకు ప్రకటన కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, రెండు నియోజకవర్గాలకు సంబంధించిన పార్టీ శ్రేణులు పాల్గొంటాయని సమాచారం.

# అన్నమయ్య జిల్లా పోలీసు కుటుంబాలకు ఆరోగ్య భరోసా

**రాయచోటి: డిసెంబర్ 02 ప్రభాతవార్త :**

జిల్లాలోని పోలీసు సిబ్బందికి, వారి కుటుంబాలకు ఆరోగ్య బరోసా కల్పిస్తూ నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మంగళవారం రాయచోటిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ యూనిట్ వెల్ఫేర్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సంక్షేమమే జిల్లా పోలీసు శాఖకు ప్రథమ బాధ్యత అన్నారు. పోలీసు సిబ్బందికి, వారి కుటుంబాలకు నాణ్యమైన, ఉచిత వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా చెప్పారు. అన్ని రకాల ప్రాథమిక వైద్య సదుపాయాలు మరియు అవసరమైన మందులు ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ప్రతి మంగళవారం జనరల్ డాక్టర్ అందుబాటులో ఉండి సాధారణ వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. అలాగే ప్రతి శుక్రవారం స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉండి ప్రత్యేక చికిత్సలు అందిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఏర్పాటుకు సహకరించిన డిఎంహెచ్ఓ, రాయచోటి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి, రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్లు రామరాజు, రాధిక, అబ్దుల్ లతీఫ్, ఏఏఓ జె.త్రినాథ సత్యం, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, మహిళా పోలీసులు, హోం గార్డులు, పోలీసు కుటుంబ సభ్యులు ఉన్నారు.






# వైభవాన్ని చాటేలా గండికోట ఉత్సవాలు



**కడప, డిసెంబర్ 2 : ప్రభాతవార్త**

జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని దేశం నలు దిక్కు లా చాటేలా.. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పా ట్లను చేస్తున్నామని అలాగే సాస్కి పథకం ద్వారా గండికోట పర్యాటక కేంద్రానికి ప్రపంచ స్థాయిలో కీర్తిని ప్రతిబింబించేలా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళ వారం గండికోట ఉత్సవాల ఏర్పాట్లు, సాస్కి పర్యాటక అభివృద్ధి ప నులపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. గండికోట పర్యాటక క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ, ఏపి టిడిసి అధికారులు, కాంట్రాక్టు ప్రతినిధులకు పలు సూచనలు సల హాలు ఇచ్చారు. సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గండికోట పర్యాటక కేంద్రం అభివృద్ధి పథకంలో భగంగా చేపట్టే అన్ని రకాల పనులకు సంబంధించిన నిర్వహణ పనులను, మ్యాపులను, డిజైన్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలను అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా.. అన్ని రకాల పర్యటన ప్రాజెక్టులను చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రాల్లో క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ కోసం ప్రత్యేక సహకారం అందించే పథకం ద్వారా.. గండికోట పర్యాటక కేంద్రంలో సుసంపన్నమైన కోట మరియు గార్జ్ అనుభవా న్ని పర్యాటకుల సొంతం చేసే దిశగా.. జిల్లా యంత్రాంగం పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. జనవరి నెల మొదటి వారంలో ప్రారంభం కానున్న గండికోట ఉత్సవాలను జిల్లా పర్యాటక, చారిత్ర, సాంస్కృతిక వైభవాన్ని దేశం నలు దిక్కులా చాటేలా దేశం నలుమూలలా విస్తరింపజే ఎలా కొన్ని ప్రధాన్యమైన పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతోందన్నారు. ఉత్సవా లకు మునుపే పూర్తి కావాల్సిన పలు ముఖ్యమైన పనులను పరిశీలించి.. ఎంట్రన్స్, వెలివేషన్, పార్కింగ్, అమినిటీ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిటిడిసి ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లను ఆదేశించారు. ఏపీ టూరిజం కార్పోరేషన్ తో ఏపీలో అ మలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నామన్నారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి పథకం ద్వారా రూ.79 కోట్లతో అభివృద్ధి చేసి అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడం జ రిగిందన్నారు. అందులో భాగంగానే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్లు, ఇతర ఆకర్షణీయమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోం దన్నారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గార్జ్ పరిసరాల్లో ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్ తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నావ న్నారు. భవిష్యత్తులో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కా రావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి రానున్నాయ న్నారు. అలాగే గండికోట కొట్టాలపల్లె నుండి గండికోట రిజర్వాయర్, డ్యామ్ అందాలను వీక్షించడంతో పాటు.. ఆ మార్గాన్ని కలిపే అను కూలతలను, గండికోట గార్జ్ వ్యూ పాయింట్ వద్ద ఒబేరాయ్ స్టార్ హోటల్ నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించారు. జమ్మల మడుగు ఆర్డీవో సాయిశ్రీ, ఏపీ టిడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ సుబ్రహ్మణ్యం, పిఆర్ ఎస్ఈ మద్దన్న, హౌసింగ్ పిడి రాజరత్నం, జిల్లా టూరిజం అధికారి సురేష్ కు మార్, ఆర్అండ్‌బి ఎస్ఈ భాస్కర్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ గోపీనాథ్, సైట్ ఇంజనీర్ విజయ్, ఆర్కిటెక్చర్ డిజైనర్లు ఇర్ఫాన్, అ బ్దుల్ తదితరులు పాల్గొన్నారు.









## హత్యాయత్నంలో కేసులో జైలు శిక్ష.. జరిమానా

**కడప క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

జిల్లాలోని సిద్దవటం పీఎస్ పరిధిలో 2018లో జరిగిన నేరపూరిత హత్యాయత్నం కేసులో ముద్దాయి కుమ్మితి సతీష్‌కు 2 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సాక్షాధారాలతో ముద్దాయికి శిక్ష పడేలా చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. వివరాల్లోకి వెళ్తే.. సిద్దవటం పీఎస్ ఎస్సై అరుణ్‌రెడ్డి వాహనాలు తనిఖీ చేస్తుండగా ముద్దాయి వేగంగా అజాగ్రత్తగా నడిపి ఒక వ్యక్తి కాలు విరిగేలా చేయడం జరిగింది. ఆ కేసులో ముద్దాయికి ఏఎస్‌జే కోర్టు జడ్జి శ్రీమతి వైజే పద్మశ్రీ తీర్పు ఇచ్చారు.

## కొనసాగుతున్న ఫేస్ వాష్ అండ్ గో

**కడప క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రహదారులపై ప్రమాదాలు జరగకుండా ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు ఇతర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.

## మహిళలకు రక్షణ కవచం 'శక్తి'యాప్

**కడప క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

జిల్లా పోలీసు యంత్రాంగం మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలలు మరియు కళాశాలలు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో 'శక్తి' యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. శక్తి యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని సి.కె.దిన్నె సీఐ బాలమద్దిలేటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కృష్ణాపురంలోని పావనీ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తియాప్ డౌన్‌లోడ్ చేసే విధానం వివరించి మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయించారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్‌ను జయప్రదం చేయండి

**గాలివీడు, డిసెంబర్ 2(ప్రభాతవార్త):**



రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 5న ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో నిర్వహించ తలపెట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్‌ను జయప్రదం చేయాలని ఎంఈఓలు పిల్లి నాగరాజు, శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సభా భవనంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా పేరెంట్-టీచర్ మీట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల పురోగతితో పాటు, విద్యా ప్రమాణాలు, సమస్యలపై చర్చించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు ప్రజాప్రతినిధులు, పూర్వవిద్యార్థులు పాల్గొనాలన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలపై నిరసనలు

**ఎంపిడిఓకు పారిశుద్ధ్య కార్మికులు వినతి**

**మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**



ఎంపిడిఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రూరల్ మండలం కురవంక గ్రామ పంచాయితీలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు ఇవ్వాలంటూ మంగళవారం ఎంపిడిఓ కార్యలయం వద్ద కార్మికులు వార్డు సభ్యులతో కలసి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ తాజ్‌మస్రూన్‌కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వార్డు సభ్యులు క్రిష్ణమూర్తి, నాగరాజులు మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో 12వార్డుల్లోనూ పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వీరితో పాటు వీధిలైట్లు, బిల్‌కలెక్టర్, వాటర్‌మెన్‌లతో కలసి ఇద్దరు ఆటో డ్రైవర్లు పనిచేస్తున్నారన్నారు. మూడునెలలుగా కార్మికులు వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామ కార్యదర్శి లేకపోవడం వల్లే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన సెక్రటరీ మంజుల అవినీతి ఆరోపణలతో సస్పెండ్ కావడంతో ఇంతవరకు సెక్రటరీని నియమించలేదన్నారు. స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు అక్రమం

**వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్**

**మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న నిస్సార్‌అహ్మద్

ములకలచెరువు నకిలీ మద్యం కేసులో అసలు నిందితులైన తంబళ్లపల్లె టిడిపి నియోజకవర్గ నాయకులు జయచంద్రారెడ్డిని వదిలివేసి మాజీ మంత్రి జోగి రమేష్‌ను అరెస్టు చేయడం అక్రమమంటూ మదనపల్లె నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. నకిలీ అక్రమ మద్యంకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి జోగి రమేష్ మంగళవారం తంబళ్ళపల్లె కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డితో జోగిరమేష్‌ను కలిశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షసాదింపు, రాజకీయ కుట్రతోనే జోగిరమేష్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఆ కేసులో ప్రదాన నిందితులుగా ఉన్న టిడిపి నాయకులను అరెస్టు చేయకుండా సంబంధంలేని వారిని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. నకిలీ అక్రమ మద్యం కేసుపై సిపిఐతో దర్యాప్తు చేయించి నిజాలను నిగ్గు తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## దొరస్వామి నాయుడుకు పాఠశాల ఉపాధ్యాయులు నివాళి

**పులివెందుల డిసెంబర్ 3 ప్రభాతవార్త :**



పులివెందుల ప్రాంతమందు ప్రథమ ప్రధాన ఉన్నత పాఠశాల (1989) వ్యవస్థాపకులు విద్యా దాత దివంగత పాళెం దొరస్వామి నాయుడు స్వర్గస్థులై వందేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనకు నివాళులర్పించే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, దొరస్వామి నాయుడు ముని మనవల్లు, మనవరాళ్ళు బలరామ నాయుడు, శివశంకర్ నాయుడు, ప్రభాకర్, విజయ రాఘవ, ధర్మేంద్ర, వరుణ్ కుమార్, కిరణమై, ప్రత్యూష, వారి పాయి, ప్రవలిక, లోకేష్, నవీస్, ప్రత్యూష తదితరులు పాల్గొని దొరస్వామి నాయుడు చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. గత రెండేళ్లుగా ఆయన వర్ధంతి సందర్భముగా ఈ ఉన్నత పాఠశాలలో చదివిన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం ఆయన చేసిన సేవలను తర తరాల వారు చేసేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకా మెరుగైన ఆర్థిక సహాయం పేద విద్యార్థులకు చేసేందుకు పూర్వపు విద్యార్థులు గానీ, ఆర్థిక స్తోమత కలిగిన విద్యార్థులు విరాళాలు ఇవ్వాలన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు 7032942306 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## నేడు టౌన్‌బ్యాంకు శతజయంతి ఉత్సవాలు

**హాజరు కానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు**

**మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**

మదనపల్లె కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు వందేళ్ళు పూర్తి అయిన సందర్భంగా బుధవారం పట్టణంలోని ఎన్‌విఆర్ కళ్యాణమండపంలో టౌన్‌బ్యాంకు శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున శతజయంతి ఉత్సవాలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో పాటు ఎమ్మెల్యేలు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, గురిజాల జగన్నాథ్, మంత్రులు శతజయంతి ఉత్సవాలకు హాజరు కానున్నారు. వందేళ్ళ వేడుకలకు షేర్ హోల్డర్స్, డిపాజిట్‌దారులు, ఖాతాదారులు, ప్రజలు, ప్రముఖులు, విద్యావంతులు, వ్యాపారస్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొనున్నారు. శతజయంతి ఉత్సవాలు సందర్భంగా పట్టణంలో పెద్దఎత్తున ప్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, సిఈఓ పి.వి.ప్రసాద్‌లఆధ్వర్యంలో టౌన్‌బ్యాంకును విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## టమోటా లోడ్ ఆటో బోల్తా - ముగ్గురికి గాయాలు

**కె.వి.పల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త:**



టైర్ పేలడంతో అదుపుతప్పిన ఆటో

పీలేరు సుండుపల్లి ప్రధాన రోడ్డుపై నారమకుల వడ్డిపల్లి వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. టమోటా బాక్సులతో పీలేరు నుంచి సుండుపల్లి వైపు వెళ్తున్న ఆటో టైర్ ఒక్కసారిగా పగిలిపోవడంతో అదుపుతప్పి నారమకుల మిట్ట వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ బి. మల్లికార్జున (40), ప్రయాణికులు ఎన్. ఎర్రం రెడ్డి (60), వి. చెంచయ్య గాయపడగా, వారిని 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే కె.వి.పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదంతో రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## మండల సర్వసభ్య సమావేశం

**కెవిపల్లి, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరమ్మ

కె.వి.పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల సమస్యలు, మౌలిక వసతుల పురోగతి విషయాలపై అధికారులు నివేదికలు ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు స్థానిక సమస్యలను ప్రస్తావించగా, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఈశ్వర సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుధాకర్, కేవీ పల్లి ఎస్ఐ చిన్నారెడ్డి సహా మండల అధికారులు పాల్గొన్నారు.

## కర్రసాము పోటీలలో మెరిసిన విద్యార్థినిలు

**పెండ్లిమర్రి, డిసెంబరు 2, ప్రభాతవార్త:**



ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 69వ రాష్ట్ర స్థాయి ఘట్కా పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెండ్లిమర్రి విద్యార్థులు రూపశ్రీ(ఫస్ట్ ఇయర్ ఎంపీసీ). సుమలత (ఫస్ట్ బైపీసీ), శశికళ(ఫస్ట్ బైపీసీ), గంగిరెడ్డి (సెకెండ్ ఇయర్ ఎంపీసీ), ఇమ్రాన్ బాషా (ఫస్ట్ సీఈసీ) పాల్గొన్నారు. అందులో సింగిల్ పోటీ టీం ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ సాధించిన రూపశ్రీ, సుమలత అలాగే వీరు జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం. శశికళ ఫెర్రీ పోటీ టీం ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్ సాధించింది. పంజాబ్‌లోని లూథియానాలో జరగనున్న జాతీయ స్థాయి ఘట్కా కాంపిటీషన్‌లో వీరు పాల్గొననున్నారు. ఇందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఇందిరా ప్రోత్సహించడంతో జైచంద్ర మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకోవడం వలన తమ పిల్లలు జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అరటిపంటలో తెగులు నివారణోపాయ పద్ధతులు

**పెండ్లిమర్రి, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలంలో అరటి పంటలో సిగటోకా ఆకుమచ్చ తెగులు నివారణకు చేపట్టాల్సిన నీటి యాజమాన్యం సమతుల ఎరువుల యాజమాన్యం లాంటి సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి ఉద్యాన సహాయ సంచాలకులు రవిచంద్రబాబు, ఉద్యాన అధికారి రెడ్డయ్యలు తెలిపారు. అలాగే గెలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి అలాగే అరటి గెలలకు కవర్లు తొడగడం ద్వారా నాణ్యత, అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. 50 శాతం రాయితీతో ఇవ్వడం జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

## నాకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

**పోలీసులను ఆశ్రయించిన యువతి**

**పీలేరు డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



అతను తనను నమ్మించి, పెళ్లి చేసుకుని, మోసం చేశాడని, అతని నుంచి తనకు ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించి కాపాడాలంటూ ఓ యువతి పోలీస్థుల ఆశ్రయించిన సంఘటన కెవి పల్లి మండలంలో చోటు చేసుకుంది. మంగళవారం బాధిత యువతి పీలేరులో మీడియాకు తెలిపిన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కెవి పల్లి మండలం, మారెళ్ళ గ్రామం, నల్లకమ్మిరెడ్డిగారి పల్లికి చెందిన వివాహిత గ్రామానికి చెందిన వ్యక్తినే ప్రేమించుకుని రహస్యంగా పెళ్లి చేసుకున్నారు. ఆ యువకుడు చెప్పిన మాయమాటలు నమ్మి తనను ప్రేమించి పెళ్లి చేసుకున్నానన్నారు. వారం రోజుల తర్వాత అతనికి మరో పెళ్లి కూడా జరిగిందని, తనతోపాటు మరో యువతిని కూడా అతను మోసం చేసినట్లు చెప్పారు. రెండు పెళ్లిళ్లు చేసుకున్నట్టు తనకు ఎందుకు చెప్పలేదంటూ ప్రశ్నించానని, దాంతో ప్రతిరోజు మద్యం సేవించి వచ్చి నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, మా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి నేను మా గ్రామానికి వచ్చేసానంది. తాను తనకు తగ్గ వ్యక్తి కాదని తెలుసుకునేలోగా తాను మోసపోయానని గ్రహించానంది. అతను ప్రతిరోజూ తనకు ఫోన్ చేసి చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతని నుంచి తనకు ప్రాణహాని ఉందని, కాపాడాలని పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలియజేశారు.

## ఆర్డీఓ, డిఎస్పి విచారణ

**కలసపాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన అప్పుల బాధతో రైతు చనిపోవడం జరిగింది. డిఎస్పి, ఆర్డిఓలు మంగళవారం బ్రాహ్మణపల్లి గ్రామంలో విచారించారు. ఆ గ్రామంలోని రాచమల్లు వెంకటరమణ రైతు అప్పులతో చనిపోయారని, గ్రామంలోని పెద్దలు వారికి తెలిపారు. అలాగే వైసిపి నాయకుడు భాస్కర్ రెడ్డి ఆర్డీవోతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు కరెంటు స్తంభాలు ఏర్పాటు..

**కడప కార్పొరేషన్, డిసెంబర్ 2 తర్వాతవార్త:**



కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి ఆదేశాలతో మూడు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించామని 28వ డివిజన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అబ్దుల్లా తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో 28వ డివిజన్ లోని కటిక వీధి బుచ్చరా సీట్ లో గత కొన్ని రోజులుగా కరెంటు తీగలు కింద వేలాడుతున్నాయన్నారు. సమస్యను కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని ఆమె అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మూడు కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేసి ఆ వీధిలో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. డివిజన్‌లో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే ఆమె స్పందిస్తున్నారని తెలిపారు. ఈ కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయటం కారణంగా వీధిలో నివసించే ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతల తెలిపారు.

## లింగ వివక్షత చూపరాదు

**రాజుపాలెం, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**



ప్రస్తుత సమాజంలో లింగ వివక్షత చూపరాదని అందరూ సమానమని ఏపిఎం సుజాత తెలిపారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం లింగ వివక్షత పైన లింగ వివక్షత కమిటీ సభ్యులకు, గ్రామ మహిళా సంఘాల ఈసీ మెంబర్లకు శిక్షణ కార్యక్రమం ఏపీఎం అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ, మగ అన్న బేధములు ఉండరాదని ప్రకృతిలో ఏ ఒక్కరూ ఎక్కువ, తక్కువ కాదని ప్రజలందరికీ వివరిస్తూ, అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ పాల్గొన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయేశ్వరి, మండల సమాఖ్య సభ్యులు, సీసీలు, అకౌంటెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్‌సిపి గ్రామ వార్డు కమిటీల సదస్సు

**మైదుకూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని రకాలుగా విఫలమైందని ఎం.పి వైఎస్ అవినాష్ రెడ్డి ఆరోపించారు. మైదుకూరులో మంగళవారం వైఎస్ఆర్ సిపి గ్రామ వార్డు కమిటీల నియామక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పథకాలు అన్నింటికీ మంగళం పాడిందని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు విద్యార్థులు పేద ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈనెల 19 నాటికి కమిటీల ఏర్పాటు పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ నెల 21న వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కమిటీలు సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు వజ్ర భాస్కర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, మూలే భరత్ కుమార్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కొండకు ఆర్టీసి బస్సు

**పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, బద్వేలు డిపో నుండి 2025 మోడల్ అత్యాధునిక టెక్నాలజీ కలిగిన బస్సులను శబరిమల అయ్యప్ప స్వామి కొండకు బస్సులునడుపు తున్నట్లు బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పోరు మామిళ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో మీడియాతో మాట్లాడుతూ శబరిమల అయ్యప్పస్వామి కొండకు బద్వేలు డిపో నుండి అద్దె ప్రాతిపదికన బుక్ చేసుకొన్న వారికి చివరి రోజు 12 గంటలు ప్రయాణం ఉచితంగా ఉంటుందన్నారు. శబరిమలై వెళ్ళు అయ్యప్ప స్వాములకు ఆర్టీసి నుండి తక్కువ ఛార్జీలతో ప్రయాణ సౌకర్యం, మెరుగైన 5 రోజులుప్యాకేజీ టూర్ రానుపోను బద్వేల్ నుండి ఒక్కొక్కరికి ఛార్జీ వివరాలు సూపర్ లగ్జరీ 4600 రూపాయలు చెల్లించా లన్నారు. అయ్యప్ప భక్తులు కోరుకున్న మార్గంలో పుణ్యక్షేత్రాలు దర్శించు కుంటూ పోవుటకు ప్యాకేజీ విధానం బస్సు ఛార్జ్ 1 కి.మీ సూపర్ లగ్జరి 5700రూపాయలు, రోజులు 4203. ప్రకారం లెక్కించబడుతుందన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ బహుకరణ

**కలసపాడు, డిసెంబర్ 2 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన కలసపాడులో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో 1986 87 సంవత్సరంకు చెందిన పూర్వ విద్యార్థులు స్కూల్‌కి మంగళవారం మినరల్ వాటర్ ప్లాంట్ బహూకరించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రమణయ్య మాట్లాడుతూ పాఠశాలకు నీటి సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బి, స్కూల్ ఛైర్మన్ సావిత్రి, రాంబాబు పూర్వ విద్యార్థులు కృష్ణవేణి, సునీత, రత్న ప్రభాకర్, నారాయణ, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మస్తాన్, అబ్దుల్ పాల్గొన్నారు.

## అన్నమయ్య కాలిబాటలో తిరుమలకు ప్రవేశం నిషేధం

**రాజంపేట, డిసెంబర్1 ప్రభాతవార్త**

అన్నమక్యాలిబాటలో తిరుమల కు వేళ్ళు భక్తులుకుక్కల దొడ్డి నుంచి అ టవీ మార్గం గుండా తిరుమల కు వెళ్ళుటకు అనుమతి నిరాకరించడమై నదని జిల్లా అటవీ అధికారి జగన్నాథ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దారిలో ఏనుగుల మందలు సంచరించుట వలన, చిరుత పులులు ఉం డటం వలన, అన్నమయ్య కాలిబాట నేషనల్ పార్క్ కు సంబంధించింది కావడం వల్ల మనుషులు ప్రవేశం నేరమని పేర్కొన్నారు. అందుకే అను మతి నిషేధించడం జరిగిందని తెలిపారు. అందువల్ల అన్నమయ్య కాలి బాట గుండా తిరుమలకు వెళ్ళవద్దని తెలిపారు.

## ప్రతి విద్యార్థి తమకు ఉన్న రక్షణ చట్టాల గురించి తెలుసుకోవాలి

**కడప క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రిమ్స్ ఎస్సై సుభాష్ చంద్రబోస్, రామకృష్ణమఠం స్కూలులో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు మరియు సైబర్ మోసాలు, రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశలో చదువుతో పాటు సమాజంలో చోటు చేసుకుంటున్న ప్రతి సంఘటన గురించి విపులంగా తెలుసుకోవాలని ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా అధిగమించాలి, పోలీసు వారి నుంచి ఏ విధంగా సహాయం పొందాలి మొదలైన ప్రతి అంశం గురించి తెలుసుకోవాలని రిమ్స్ ఎస్సై తెలిపారు. ఫోన్ వినియోగంలో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకునే విద్యా సంస్థకు, కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చేలలా వ్యవహరించాలన్నారు. బాలికలు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ సంఘటనలు ఎదురైనప్పుడు ఎలా స్పందించాలి తదితర వాటిని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించి ఏవైనా ఘటనలు ఎదురైతే 112, 1930 నంబర్లను వినియోగించాలని మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి టీం వివరాలు, విధులు వివరించారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**బ్రహ్మంగారిమఠం డిసెంబర్ 02 ప్రభాతవార్త**

మండలంలోని దిరసవంచ, డి. నేలటూరు, నాగిశెట్టిపల్లె గ్రామ సచివాలయాలను మంగళవారం ఎంపీడీవో రామచంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి ఉద్యోగుల హాజరు పట్టిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. సచివాలయాలకు వచ్చే ప్రజలను గౌరవించాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో ఉద్యోగులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో నీళ్ల ట్యాంకులు, నీటి బోర్లు ,ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్స్ ను పరిశీలించారు.పై కార్యక్రమాల్లో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, డిపిఆర్సి రిసోర్స్ పర్సన్ ఆమోస్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## విశేష పూజలు అందుకున్న ఆంజనేయస్వామి

**బద్వేల్ అర్బన్ ,డిసెంబర్ 2 ,ప్రభాతవార్త**

పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం వీరేశచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. మార్గశిర మాసములో రెండవ మంగళవారం పురస్కరించుకుని ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూర అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ప్రత్యేక అభిషేక దాతలుగా ముచ్చర్ల సుధా కర రావు సతీమణి సుజాతమ్మ , తుమ్మల పెంట సురేష్ బాబు సతీమణి జయ ప్రదా దేవి కుమ్మెర్ల తిరుపాలమ్మ కుమారుడు రామచంద్ర కుటుంబ సభ్యులు ఈ పూజలలో పాల్గొని స్వామి వారి తీర్థ పసాదాలు స్వీకరించారు.

## కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌కు రిమాండ్

**తంబళ్లపల్లె కోర్టు వద్ద భారీ బందోబస్తు**

**ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని అడ్డుకున్న పోలీసులు**



**తంబళ్లపల్లె డిసెంబర్ 2 ప్రభాతవార్త ః**

రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన మొలకలచెరువు కల్తీ మద్యం కేసులో నిందితులుగా మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాములు అరెస్ట్ అయి నెల్లూరు సెంట్రల్ జైల్లో ఖైదీలుగా ఉన్న విషయం తెలిసిందే. మంగళవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సీఐ కిషోర్ కుమార్ లు పీ.టి వారెంట్‌పై జోగి రమేష్, రాములను తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టుకు బందోబస్తు మధ్య తరలించారు. కోర్టు ప్రాంగణమంతా పోలీసుల బందోబస్తుతో మోహరించారు. మాజీ మంత్రి జోగి రమేష్ ను తీసుకొస్తున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మదనపల్లి వైకాపా ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ వందలాది కార్యకర్తలతో ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకుని కోర్టు వద్దకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం జరిగింది. కోర్టులో ప్రవేశపెట్టిన జోగి రమేష్, జోగి రాములకు న్యాయమూర్తి ఉమర్ ఫరూక్ వారికి 14 రోజులు రిమాండ్ విధించారు. జోగి రమేష్ మీడియాతో మాట్లాడడానికి పోలీసులు అనుమతించక పోలీస్ వ్యాన్ ఎక్కించి పటిష్ట బందోబస్తు మధ్య నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి బిసి నాయకుడు జోగి రమేష్ ను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని కల్తీ మద్యం ప్రభుత్వమే తయారుచేసి విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా అమ్మకం చేసింది ప్రభుత్వమేనన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదని కోర్టుల మీద మాకు నమ్మకం ఉందని జోగి రమేష్ నిర్దోషిగా విడుదల కావడం ఖాయమన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కడప క్రైం, డిసెంబరు 2, ప్రభాతవార్త:**

మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జమ్మలమడుగు సబ్ డివిజన్ నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. డ్రోన్ మెకెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. శక్తి టీముల పనితీరును వివరించారు. స్కూలు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు బాలికల వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్ చట్టాల మేరకు కేసులు విచారణ చేయాలన్నారు. గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించి దాడులు ఉదృతం చేయాలన్నారు. ఏపీ పబ్లిక్ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జీలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్టమెంట్లు తదితర ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకొని వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రతి పోలీసు స్టేషన్‌లో మహిళా రిసెప్షనిస్టుల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, మత్తు పదార్థాలు బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డ్రంకన్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్‌లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, సబ్ డివిజనల్‌లోని సీఐలు, ఎస్సైలు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీమా యోజన - రైతులకు ధీమా

తొండూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త :



2025-26 ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేస్తున్న కంపెనీ పేరు: జెనేరాలి సెంట్రల్ రబీలో వేసిన శనగ,వేరుశనగ, నువ్వులు, మినుము, పెసర, జొన్న, పొద్దుతిరుగుడు, వరి పంటలకు బీమా చేసుకోవాడానికి ఈనెల 15 వరకు గడువుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు.

## తెగిన వంక వంతెన పరిశీలన

సుండుపల్లె :డిసెంబర్ 02,ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్దినేనికాల్వ గ్రామం బట్టరాజుగారిపల్లి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, సుండుపల్లెకి రావాలంటే ఊరంతా చుట్టి రావలసిన పరిస్థితి ఏర్పడిందని, దగ్గరలో గుండాల వంకపై ఉన్న వంతెన తెగిపోవడంతో రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని మండల టిడిపి అధ్యక్షుడు రమేష్‌నాయుడుకు పరిస్థితి చెప్పుకొన్నామన్నారు. స్పందించిన ఆయన హుటాహుటీనా టిడిపి నాయకులు, పంచాయతీ ఎఇ సూర్యతో అక్కడికి వెళ్లి గుండాల వంకను పరిశీలించి తాత్కాలిక వంతెన నిర్మాణం చేపడతానని బట్టరాజుగారిపల్లి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యూసుఫ్, కో కన్వీనర్ మహేష్‌వర్మ, టిడిపి నాయకులు వెంకటేష్‌నాయుడు, భాష, నాగసుబ్బయ్య, చంద్రశేఖర్‌రాజు, పాపరాజు, వెంకట్రామరాజు, సిద్దయ్య పాల్గొన్నారు.

## వెలిగల్లు కుడి కాలవ పరిశీలన

లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 02, ప్రభాతవార్త



వెలుగల్లు కుడి కాలవ మరమతులకు రూ. 20 కోట్లు అంచనాతో ప్రతిపాదనలు పంపిస్తున్నామని వెలిగల్లు ప్రాజెక్టు డిఈ కిషోర్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలో వెలుగల్లు కుడికాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగల్లు ప్రాజెక్టు నుంచి 1.4 పిఎంసిల నీరును విడుదల చేశామని అయితే ప్రస్తుతానికి 75 చెరువులు పూర్తిగా నిండాయని, కొన్ని చెరువులకు నీరు సక్రమంగా వెళ్లడం లేదని దీంతో కుడి కాలవ మరమ్మతులు చేయిస్తే సరాసరి చెరువులకు నీరు అందుతాయన్నారు. కుడి కాలవలో పిల్ల కాలువలు మరమ్మతుకు రూ.20 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగులు ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపీడీవోగా నాగేంద్ర వరప్రసాద్ బాబు

లక్కిరెడ్డిపల్లి ; డిసెంబర్ 02, ప్రభాత వార్త

లక్కిరెడ్డిపల్లి మండల డిప్యూటీ ఎంపీడీవో గా నాగేంద్ర వరప్రసాద్ బాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దతిప్ప సముద్రం మండలం సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నాగేంద్ర వరప్రసాద్ బాబు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై రాగా మండలంలోని సచివాలయాల సిబ్బంది పనితీరుపై ప్రత్యేక ఆఫీసర్‌గా ఆయన్ను నియమించారు.

## ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకోవాలి

వీరపునాయునిపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త:



మండలంలోని అనిమల గ్రామంలో మంగళవారం రైతు సేవా కేంద్రంలో వేరుశనగ కాయలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్లో వేరుశనగ వేసుకునే రైతులకు ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో మంజూరు చేసిందని, ప్రస్తుతం పరిస్థితులలో రైతులు ఆధునిక పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులను పొందాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత రవి సీజన్లో ప్రతి రైతు పసల్ బీమాను ఉపయోగించుకుని తమ పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలకన్వీనర్ భాస్కర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తులసినాయుడు అనిమెల గ్రామ నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యలపై ప్రజా దర్బార్

వీరపునాయునిపల్లి డిసెంబర్02, ప్రభాతవార్త:

మంగళవారం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.లక్ష్మీదేవి అన్నిశాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు బారికేడ్ల వితరణ

పెద్దమండెం డిసెంబర్ 2 ప్రభాతవార్త




పోలీస్ స్టేషన్కు కలిచర్ల చైతన్య స్కూల్ కరస్పాండెంట్ వెంకటరమణ మంగళవారం రెండు బారికేడ్లను అందించారు. వాటిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు హెల్మెట్ ధరించాలని అలాగే రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని విశదీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు చైతన్య స్కూల్ కరస్పాండెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులను ప్రోత్సహించాలని ఇతన్ని ఆదర్శంగా చేసుకొని పలువురు ముందుకు రావాలని సమాజ సేవకు ఉపయోగపడాలని కోరారు.

## కనిచర్ల హైస్కూల్లో గ్రంథాలయం ఏర్పాటు

పెద్దమండెం డిసెంబర్ 2 ప్రభాతవార్త



మండలంలోని కల్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు నందు మంగళవారం విద్యార్థులకు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం మీనా నాగలక్ష్మి అన్నారు. గ్రంథాలయం ద్వారా విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానాన్ని పెంపొందించు కోవడం జరుగుతుందన్నారు. తెలుగు ఉపాధ్యాయులు రామకృష్ణ కృష్ణవేణి రాధాలు గ్రంధాలయాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు విశ్రాంతి సమయంలో పుస్తకాల పఠనం ద్వారా వివిధ రకాల విషయాలను తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తాత్కాలిక నియామకానికి దరఖాస్తులు

నందలూరు,డిసెంబర్ 2 ప్రభాతవార్త:

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేయుటకు మండల విద్య వనరుల కేంద్రంలో నియామకానికి ఈ నెల 4వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు మండల విద్యాశాఖ అధికారులు ఎల్. నాగయ్య, అనంతకృష్ణలు తెలిపారు. టంగుటూరు జెడ్పీ హైస్కూల్‌లో ఎస్జీటీ పోస్టుకు, నందలూరు జెడ్పీ హైస్కూల్‌లో భౌతిక శాస్త్రం (ఉర్దూ) జీవశాస్త్రం (ఉర్దూ) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఎస్జీటీలకు రూ.10,000, స్కూల్ అసిస్టెంట్లకు రూ.12,500 వేతనం చెల్లిస్తారని అధికారులు తెలిపారు.

## అభివృద్ధిపై మాట్లాడే అర్హత టిడిపికి లేదు

ప్రొద్దుటూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం అభివృద్ధిపై మాట్లాడే అర్హత టిడిపి నాయకులైన వంగనూరు మురళీధర్‌రెడ్డి, నల్ల బూతుల నాగరాజుకు లేదని వైసిపి పాలనలోనే అన్ని రకాలుగా అభివృద్ధి సాధ్యమైందని 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో ఆమె మాట్లాడుతూ టిడిపి నాయకులు తమపై చేసిన ఆరోపణలకు ఆమె ఘాటుగా స్పందించారు. వైసిపి అభివృద్ధికి అడ్డుపడుతుందన్న వారి వ్యాఖ్యలపై మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అభివృద్ధి జరిగిందంటే అది వైసిపి పాలనలోని అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి మున్సిపాలిటీకి ఆదాయం ఏవిధంగా తీసుకుని రావాలో ఆలోచించాలే కానీ, మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలను ఇతర అవసరాలకు ధారాదత్తం చేయాలని చూడటం సరి కాదన్నారు. చౌడేశ్వరి అమ్మవారి ఆర్చ్ ఏర్పాటు సమయంలో నాగరాజు తెలిపిన విధంగా 10 లక్షల రూపాయలు ఖర్చు చేయలేదని, 8 లక్షల 90 వేల రూపాయల వరకే ఖర్చయిందని, అక్కడ విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు ఏర్పాటు చేయడంతో పాటు గతంలో కరపత్రాలు కూడా వేశామన్నారు. తాను ఏదైనా అవినీతి చేసి వుంటే అదే ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే వరద అనుచరుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో చెప్పించాలని సూచించారు. అలా చెప్పిస్తే తాను రాజకీయాలకు స్వస్తి పలుకుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మోడెం సందీప్, వైసీపీ యువజన విభాగం పట్టణాధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్గం పోర్టల్ ద్వారా డబ్బులు పొందవచ్చు

పెనగలూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త



ఖాతాదారుడు పదేళ్లు బ్యాంకులో తన ఖాతా ద్వారా లావాదేవీలు జరపకుండా బ్లాక్లో పడిపోయిన అకౌంట్ నుండి ఉద్గం పోర్టల్ ద్వారా తిరిగి ఖాతాలోని ఆ మొత్తం డబ్బులు పొందవచ్చునని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నంబూరు లక్ష్మయ్య అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఆశా కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లనులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సి కేవైసీ,సుకన్య సమృద్ధి యోజన,సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్, సైబర్ నేరాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఏ వ్యక్తి అయినా తన ఖాతాను రెండు సంవత్సరాల నుంచి పది దాకా లావాదేవీలు జరపక పోయి ఉన్నప్పటికీ ఖాతాదారుడు అకౌంటు లోని డబ్బును తిరిగి పొందడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్గం పోర్టల్ ద్వారా ఈ అవకాశం కల్పించిం దన్నారు.

## అన్ క్లైమ్ డిపాజిట్‌లపై అవగాహన కార్యక్రమం

ముద్దనూరు, డిసెంబర్02 ప్రభాతవార్త:



గత పది సంవత్సరాలు పైబడి అన్ క్లైమ్ డిపాజిట్లు, వినియోగించని ఖాతాలలో ఉన్న డబ్బులను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా విత్ డ్రా చేసుకోవడానికి సువర్ణ అవకాశం కల్పించిందని మంగళవారం నాడు స్థానిక కెనరా బ్యాంక్ ఆవరణలో ఖాతాదారులకు సమావేశం నిర్వహించి బ్యాంకు మేనేజర్ నరసింహ అవగాహన కల్పించారు. సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ గోవర్ధన్ మాట్లాడుతు ప్రస్తుతం డిపాజిట్ చేయదలచిన వారు తప్పనిసరిగా మీ అకౌంట్ కు నామినిని పెట్టుకోవలసి ఉంటుందని ఒకవేళ నామినిని పెట్టకపోతే పది సంవత్సరాల వరకు ఎలాంటి లావాదేవీలు జరగకపోతే ఆ నగదు రిజర్వ్ బ్యాంక్ డిఈఎఫ్ జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సిఎఫ్ఎల్ కౌన్సిలర్ రూప, ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు నమోదుపై డిఎస్‌పి విచారణ

ముద్దనూరు, డిసెంబర్ 02 ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నవంబర్ 22వ తేదీ శనివారం స్మార్ట్ కిచెన్ ఏర్పాటు కాంట్రాక్టు విషయంలో టిడిపి, బిజెపి వరాల మధ్య ఘర్షణ కేసుపై జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథన్ ఆదేశాల మేరకు బిజెపి వర్గానికి చెందిన వ్యక్తులపై నమోదైన ఎస్సీ,ఎస్టీ కేసు పై మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానిక సీఐ దస్తగిరి ఎస్పై మైనుద్దీన్ ఘటనకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు,

## ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

పెనగలూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న 1 స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), 3 సెకండరీ గ్రేడ్ టీచర్ల అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టుల కొరకు అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ 1, ఎం గిరి వరదయ్య తెలిపారు. 5 నెలలు కాల పరిమితి. స్కూల్ అసిస్టెంట్ తెలుగు పోస్టునకు డిగ్రీ ,బిఈడి తో పాటు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరిగా ఉండాలి. నెలకు 12,500 వేతనం చెల్లించబడును. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగరాజపురం నందు పనిచేయాల్సి ఉంటుంది. సెకండరీ గ్రేడ్ పోస్టులకు ఇంటర్మీడియట్ ,టీచర్ ట్రైనింగ్ తో పాటు టెట్ క్వాలిఫై అయి ఉండాలి. నెలకు 10వేల రూపాయలు వేతనం చెల్లించబడును. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లపురెడ్డిపల్లి , కట్టావారిపల్లి మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండూరు నందు ఖాళీలు కలవు. ప్రభుత్వము నిర్దేశించిన దరఖాస్తు ఫారం తో పాటు విద్యా అర్హతల సర్టిఫికెట్లు మరియు బ్యాంకు అకౌంట్ జిరాక్స్ కాపీలను జతపరిచి ఈనెల 5వ తేదీ లోపల మండల విద్యాశాఖ కార్యాలయము నందు అందజేయవలెను. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారన్నారు.

## విద్యా వాలంటరీ పోస్టులకు దరఖాస్తులకు

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 02 ప్రభాతవార్త

బద్వేల్ మండలంలోని లక్ష్మీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాంఘిక శాస్త్రం నకు, మరియు గుండంరాజుపల్లి (ఎస్.టి.సి), సి.బోయనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల యందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నందున వారి స్థానంలో విద్యా వాలంటీర్ పోస్టును నియమించుటకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. ఆసక్తి, అర్హత కల్గిన అభ్యర్థులు తమ దరఖాస్తులను 05.12.2025 నాటికి బద్వేలులోని మండల విద్యాశాఖధికారి కార్యాలయం నందు అందజేయవలసినదిగా మండల విద్యాశాఖ అధికారి1 ఎస్.మల్లిక ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటిల్లో విద్యార్థులు..

వేంపల్లె: డిసెంబర్ 02 (ప్రభాత వార్త):



రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు అ పాఠశాల హెచ్ఎం ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అండర్ 14 క్రీడా పోటిలకు వేంపల్లెకు చెందిన ప్రభుత్వ ఉర్దూ పాఠశాల విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. బాలుర విభాగంలో 8వ తరగతికి చెందిన మన్సూర్, బాలికల విభాగంలో బిందు మాధవి అనే విద్యార్థులు మూడవ స్థానంలో రాణించినట్లు తెలిపారు. అండర్ 17 లో పదవ తరగతికి చెందిన నూరుల్లా అనే విద్యార్థి కూడ రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించినట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థులను మంగళవారం పాఠశాల హెచ్ఎం ప్రసాద్,ఉపాధ్యాయులు ఖాయుమ్ పిడిలు షాహిన్, సివిఎస్ రాయుడులు అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించడం సంతోషంగా ఉందన్నారు.

## ఉల్లి నిల్వ గోదాములకు ప్రభుత్వం రాయితి

మైదుకూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:



మండలంలోని 250 ఎకరాల్లో మరియు దువ్వూరు మండలంలోని 800 ఎకరాల్లో కె.పి ఉల్లి పంట రైతులు సాగు చేస్తున్నారు. ఈ పంట డిసెంబరు, జనవరి నెలలో కోతకు వస్తుంది. కాబట్టి రైతులు ఉల్లి పంట నిలువ చేసుకునే గోదాములు అందుబాటులో లేని కారణంగా రైతులు తమ పంటను అమ్ముకోవడంతో నష్టాలతో ఇబ్బంది పడుతున్నారు. సరైన ధర రాకపోవడంతో రైతు ఆర్థికంగా నష్టపోవడం జరగకుండా ఉల్లి నిలువ చేసుకునే గోదాముల కొరకు ఉద్యాన శాఖ 50 శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందని వాటిని రైతులు నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారి సి. రామకృష్ణ తెలియజేశారు. ఒక్కో యూనిట్ ధర 1.75 లక్షల కాగా రాయితీ 87,500 వస్తుందని తెలిపారు.ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఒక్కొక్క గోదాములో దాదాపు 25 టన్నుల వరకు నిల్వ చేసుకోవచ్చు ఉల్లి గోదాములు గురించి పూర్తి వివరాల కోసం మీ యొక్క రైతు సేవ కేంద్రంలోని గ్రామ ఉద్యాన లేదా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించవచ్చున్నారు.

## మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్‌పై అప్రమత్తంగా ఉండాలి

రామసముద్రం డిసెంబర్ 2 ప్రభాతవార్త



గ్రామాల్లో యువకులు, తదితర వర్గాల వారు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్పై కోరారు. మంగళవారం మండలంలోని మేజర్ పంచాయతీ చెంబకూరు గ్రామంలో పర్యటించి స్థానికులతో నేరుగా ముచ్చటించి వివిధ నేరాలపై భద్రత ప్రమాణాలపై ఎస్ఐ రమేష్‌బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ మోసాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరచితుల కాల్స్ కు స్పందించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సోషల్ మీడియా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, కు యువత ఎక్కువగా బానిసలుగా అవుతున్నారని తల్లి దండ్రులు వారిపై ఒక కన్ను వేసివుంచాలని పిల్లలు ఎవరి ఎవరికీ కాల్ చేస్తున్నారా, చాటింగ్ చేస్తున్నారా, ఆన్ లైన్ గేమ్ లు ఆడుతున్నార అని ఫోన్ చెక్ చేయాలని, ఫోన్ లాక్ ఎందుకు పెడుతున్నావని కుటుంబ సభ్యులను అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది రాజేష్, ఖాజాఫీర్, మహిళా పోలీస్ చందన సీనియర్ టిడిపినాయకులు తిప్పన్న, రాంమూర్తి ఫ్రూఫ్టి ఉస్మాన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎరుకలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

పులివెందుల డిసెంబర్ 2 ప్రభాత వార్త :



ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఎరుకులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. మంగళవారం కడప కేంద్రంలో కార్యవర్గ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎరుకల రాజు నంద్యాల అధ్యక్షులు, మనీపొడి. గోపాల్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మణుపొడి. భోజ్జప్ప, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, అమావాస్య. రెడ్డయ్య పూల. రామాంజనేయులు, జట్టింగ్. పెద్ద సుబ్బరాయుడు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. వైహెచ్‌పిఎస్ ఎరుకలరాజు మాట్లాడుతూ రాయలసీమలో వైహెచ్‌పిఎస్ సంఘము ఏర్పాటు కావడానికి దివంగతునేత, జేసీ. సుబ్బరాయుడు ఆశయము వలన ఎరుకల వారికోసము అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఎరుకల హక్కుల పోరాట సమితి ఎరుకల వారికీ ఇండ్లస్థలాలు, గిరిజన భవనాలు ఇప్పించామన్నారు. ఊపిరి వున్నంతవరకు ఎరుకల వారికీ సేవ చేస్తాను అని చెప్పారు, సర్వేయర్ నరసింహులు ఎరుకల కరపత్రాన్ని చదివి అందరికి వినిపించారు. భోజ్జప్ప మాట్లాడుతూ ఎరుకల వారు అందరూ కలిసికట్టుగా వుండాలన్నారు, పూల రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాల వెదురు బుట్టలు పందుల పెంపకం చిన్న చిన్న వ్యాపారాలు కూలి పనులు చేసుకుంటూ నేడు జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కాలింగిరి రఘు రాముడు వార్డెన్ శ్రీనివాసులు రిటైర్డ్ ఏ టి డబ్ల్యూ చిట్టిబోయిన వెంకటసుబ్బయ్య ఇంకా 120 మంది ఎరుకల సభ్యులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

### జిల్లా నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

కడప జిల్లా ఎరుకల పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జట్టింగు సుబ్బరాయుడు ,ఉపాధ్యక్షులుగా చిట్టిబోయిన శ్రీనివాసులు, జట్టింగు వెంకటలక్ష్మి, పూల రామాంజనేయులు, సొరకాయల బాలకొండయ్య, కాకి హరికృష్ణ ,పెనుగొండ రామయ్యలను ప్రధాన కార్యదర్శి మాలిపాటి రామాంజనేయులును లీగల్ అడ్వైజర్ గా ద్రాక్షం రామాంజనేయులను గౌరవ సలహా దారుడుగా గోర్ల నాగరాజును ట్రెజరీగా సొరకాయల వెంకటరమణ, చిట్టిబోయిన వెంకటసుబ్బయ్య లను సహాయ కార్యదర్శి గా మేదరి నరసింహులు తదితరులను ఎన్నుకున్నారు.

## ఏఎన్‌యంలకు పదోన్నతులు కల్పించండి

కడప కార్పొరేషన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:



ఆరోగ్య కార్యకర్తలు (ఏఎన్యం)లను మహిళా సూపర్ వైజార్లగా పదోన్నతి కల్పించాలని కడప రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్యను మంగళవారం కడప జిల్లా ఏపీ యన్ జి జి వో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు వి.చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి డి చంద్ర మోహన్ కోరారు. ఏఎన్ఎంలు గత 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారని, ఇంతవరకు ప్రమోషన్స్ రాలేదని తెలిపారు. వారికి ప్రమోషన్లు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. అలాగే అన్ని క్యాడర్స్ లో ఉన్న వారికి కూడా ప్రమోషన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీనియార్టీ ప్రకారం జాబితా సిద్ధం చేసి పదోన్నతులు కల్పిస్తామని ఆర్డి స్పందించారు. కార్యక్రమంలో ఏపీఎన్‌జిజివో కడప జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య, సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రొద్దుటూరు అధ్యక్షులు రామ సుబ్బయ్య, జిల్లా మహిళా చైర్మెన్ యస్. జమీల బేగం, జిల్లా నాయకులు లక్ష్మీనరసమ్మ, రాజేశ్వరి, నాయకులు మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో భగవద్గీత పారాయణం

వేంపల్లె: డిసెంబర్ 02 (ప్రభాత వార్త):



వేంపల్లెలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలు 3 రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా 2వ రోజు ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో 18 అధ్యాయములు భగవద్గీత పారాయణం చేశారని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ మాట్లాడుతూ మానవులుగా మనం ధర్మాన్ని పాటించాలన్నారు. భగవద్గీత సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞాన గ్రంథం అని తెలిపారు.ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటని, సిద్ధాంత గ్రంథమైన భగవద్గీతయందు వేద,వేదాంత, యోగ విశేషాలున్నాయన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కల్యాణ మండపం,అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు రైతు సేవ కేంద్రాలలో రైతన్న మీకోసం

పెనగలూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని పెనగలూరు 1,2 ఓబిలి పొందలూరు కట్టా వారి పల్లి కొండూరు 1, 2 రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం సమావేశాలు జరుగుతాయని ఏవో సుబ్రహ్మణ్యం తెలిపారు ఈ సమావేశాలలో పౌరులు రైతులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొని రైతులు, వ్యవసాయ అభివృద్ధికి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.

## సూపర్ హిట్ అయ్యాయని చెప్పడం అబద్ధం

వేంపల్లి: డిసెంబర్ 02 (ప్రభాత వార్త):



ఎన్నికల సందర్భంగా టిడిపి నేతృత్వంలోని కూటమి పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో అనేక హామీలు ఇంకా అమలుకే నోచుకోలేదు .అయినప్పటికీ సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ముఖ్యమంత్రి, కూటమి నాయకులు పదే పదే చెప్పడం హాస్యాస్పదం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో నిరుద్యోగ భృతి ప్రధానమైన హామీ అన్నారు. ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని చెప్పడం జరిగింది. కనీసం వచ్చే జనవరి ఒకటో తేదీ నుంచి అయినా నిరుద్యోగ భృతిని అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 1500 ఆర్థిక సహాయం చేస్తామని ఇప్పటికి నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు చెప్పడం మానుకొని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా, ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## పీలేరులో వ్యక్తి అదృశ్యం

### వారం దాటినా దొరకని ఆచూకీ...ఆందోళనలో కుటుంబ సభ్యులు

పీలేరు డిసెంబర్ 2 ప్రభాతవార్త:



పీలేరులో ఓ వ్యక్తి వారం రోజుల క్రితం అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. అతని ఆచూకీ కోసం ఓవైపు పోలీసులు, మరోవైపు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా వున్నాయి. పీలేరు పట్టణం, బోడుమల్లువారిపల్లి పంచాయతీ పరిధిలోని స్థానిక తిరుపతి రోడ్డులో ఉన్న కృష్ణానగర్ లో నివాసం ఉంటున్న దేవులపల్లి భాస్కర్ రెడ్డి (73) గత నెల 24న అదృశ్యమయ్యాడు. ఈ మేరకు భాస్కర్ రెడ్డి కుమారుడు శ్యామ్ రెడ్డి పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేయగా నవంబర్ 28న పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దీంతో కుటుంబ సభ్యులతో కలిసి పీలేరు పోలీసులు అదృశ్యమైన డి. భాస్కర్ రెడ్డి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. తిరుపతి, తిరుమల ప్రాంతాల్లో ఉంటున్న భాస్కర్ రెడ్డి బంధువులను పోలీసులు తమదైన శైలిలో విచారించారు. పోలీసులు మరింత చొరవ చూపి వీలైనంత త్వరగా తమ తండ్రి ఆచూకీని గుర్తించాలని పోలీసులకు విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

## శాంతిభద్రతల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి

కలికిరి, డిసెంబరు 2, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని కలికిరి అప్‌గ్రేడ్ పోలీసు స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన రామచంద్ర పేర్కొన్నారు. కలికిరి సీఐగా విధులు నిర్వహిస్తున్న అనిల్‌కుమార్‌ను ఇటీవల రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు బదిలీ చేయడం జరిగింది. ఆయన స్థానంలో కలికిరి సీఐగా ఎ.రామచంద్రను ప్రభుత్వం నియమించడంతో మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మహ్మద్ రఫీ, కానిస్టేబుల్ గురవయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పిలుగుంట్ర రాళ్ల గుట్ట ఆక్రమణ

### - ప్రభుత్వ స్థలం ఆక్రమణపై రైతుల ఆగ్రహం

గాలివీడు, డిసెంబర్ 2(ప్రభాతవార్త):



గరుగుపల్లి గ్రామ పరిధిలోని పిలుగుంట్ర రాళ్ల గుట్ట వద్ద ప్రభుత్వ భూమిని కొందరు బడాబాబులు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక రైతులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 696లో 3.80 ఎకరాలు, సర్వే నెంబర్ 697లో 5.44 ఎకరాల ప్రభుత్వ భూమిని దశాబ్దాలుగా పశువుల మేత కోసం వినియోగించుకుంటూ అక్కడే పశువులతో ఆవాసం ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్నామని రైతులు వెల్లడించారు. అయితే ఇటీవల కొందరు ఆర్థిక, అంగబలం కలిగిన ఆక్రమణదారులు ఆ భూమిపై కన్నేశారని, అదే అవకాశంగా భావించిన ఆక్రమణదారులు స్థలాన్ని చదును చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నించారని రైతులు పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానిక రైతులు ఆక్రమణను వెంటనే అడ్డుకోవాలంటూ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములను కాపాడేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## జగన్మోహన్‌రాజుపై విమర్శలు తగవు




సిద్ధవటం డిసెంబర్ 2 ప్రభాతవార్త

సిద్ధవటంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజుపై కొంతమంది టిడిపి నేతలు విమర్శలు చేయడం భావ్యం కాదని పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడుతూ అధినాయకత్వం సూచన మేరకు ఆయన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నారని ఒంటిమిట్ట జడ్పిటిసి ఎలక్షన్లో వైకాపా పార్టీని భూస్థాపితం చేసి టిడిపి జెండా ఎగరవేసిన వ్యక్తిపై విమర్శలు చేయడం తగదన్నారు. ఏదైనా సమస్య ఉంటే ఇన్చార్జి దృష్టికి తీసుకుపోవాలి తప్ప ఆయన పైనే విమర్శలు చేయడం సబబు కాదని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజు నాయకత్వంలో పార్టీ రోజురోజుకు బలోపేతం అవుతుందన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ రాజనాయుడు మాట్లాడుతూ రాజంపేట జిల్లా కేంద్రం చేస్తే ఎవరికి అభ్యంతరం లేదని లేనిపక్షంలో సిద్ధవ టం ఒంటిమిట్ట మండలాలను కడపలో విలీనం చేయాలని మనందరి అభిప్రా యమని అంతే తప్ప రాబోయే స్థానిక ఎలక్షన్లో సర్పంచ్ ఎలక్షన్లో ఒక్క సీటు కూడా గెలవలేము అనే మాట రాకూడదని రాబోయే స్థానిక ఎలక్షన్లో రాజం పేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అన్ని స్థానాల్లో కూటమి విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్యనాయుడు పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ మల్లు వెంకట సు బ్బారెడ్డి, బూసి, కృష్ణారెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, పార్ల శ్రీనివాసులు, రాజారాం, గంగా నందరెడ్డి, అక్కిశెట్టి మణి, భవనాసి పవన్ నాగభూషణం, నాయుడు అయ్యప్ప నాయుడు, తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.ఎం సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ

మైదుకూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:

సీఎం సహాయక నిధి కింద 24,22,100 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన బాధిత కుటుంబాలకు ప్రొద్దుటూరు క్యాంప్ ఆఫీస్ నందు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతులమీదుగా బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**జమ్మలమడుగు, డిసెంబరు 2, ప్రభాతవార్త:**
చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్లు సి.నాగూర్, బైరెడ్డి రవీంద్రారెడ్డిలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గూడెం చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొద్దుటూరుకు చెందిన గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే అనారోగ్యాలు దరిచేరవన్నారు. ఎక్కడైతే అపరిశుభ్రత ఉంటుందో అక్కడ అనారోగ్యంతో కూడుకున్న వ్యక్తులు ఉంటారన్నారు. విద్యార్థులు మన ఇంటిలో పరిశుభ్రతను ఎలా కలిగి ఉంటామో బయట ప్రాంతంలో అలాగే పరిశుభ్రతగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. అనంతరం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత కల్పవల్లి మాట్లాడుతూ గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా తమ పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని చెట్లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. సేవా దృక్పథాన్ని ఇలాగనే ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు. అనంతరం గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోలు స్వరూప్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇంకా 5 రోజులు ఉంటుందన్నారు. 3వ రోజు బుధవారం మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోలు శ్రీనివాసులు, సింధూజ, పాఠశాల ఉపాధ్యాయులు గురుకుమార్, శర్మ, రామయ్య, శంకర్‌రెడ్డి, విద్యాసాగర్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో చెట్లు నాటుతున్న డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## అవాస్ పథకం సర్వేలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్

### హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్‌రెడ్డి

**మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**



గృహనిర్మాణశాఖకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అవాస్ పథకం సర్వేలో అన్నమయ్య జిల్లా రాష్ట్రంలోనే ముందుంజులో ఉన్నట్లు జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మదనపల్లె హౌసింగ్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో అవాస్ పథకంకు సంబంధించి 42వేలు లబ్దిదారుల టార్గెట్ ఉండగా ఇప్పటి వరకు 62వేలకు పైగా లబ్దిదారులకు అవాస్ పథకంలో సర్వే చేయించి హౌసింగ్ వెబ్‌సైట్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. అర్హులుగా ఉన్న లబ్దిదారులు ఎవరైనా ఇంతవరకు గృహనిర్మాణ శాఖలో ఇండ్లు నిర్మించుకోకుండా పోతే ఈనెల 14లోపు అవాస్ పథకంసర్వేలో లబ్దిదారులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సమీపంలోని సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్‌కు సమాచారం ఇస్తే ఆయన నేరుగా ఇంటివద్దకు వచ్చి పేరు నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. స్థలం లేకపోయినా ఈ పథకం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఎన్‌టిఆర్ హౌసింగ్ స్కీమ్ కింద గతంలో పునాదులు వేసుకొని నిర్మాణాలు అర్థాంతరంగా వదిలివేసిన వారికి కూడా అవాస్ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అవాస్ పథకాన్ని నిరుపేదలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మదనపల్లె నియోజకవర్గంలో 3వేల లబ్దిదారులకు గానూ ఇప్పటి వరకు 9వేల మందిని ఆవాస్ పథకంలో సర్వే చేసినట్లు డిఈ దీన్ దయాల్‌రాజు తెలిపారు.

## పులుపెక్కిన చింతపండు ధరలు

**కురబలకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :**



చింతపండు ధరలు నిలకడగా ఉన్నాయి. ఈ ఏడాది సీజన్‌లో చింతపండును కోల్డుస్టోరేజ్‌లో నిల్వ ఉంచిన వ్యాపారులకు ఆశించిన మేరకు లాభాలు వస్తున్నాయి. సీజన్‌లో రైతుల నుంచి వ్యాపారులు చింతామణి, చెల్లికెరా, క్రిష్ణగిరి, హిందూపురం, మదకశిర తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచారు. సీజన్‌లో కరిపులి, ఫ్లవర్, కట్టిచింతకాయ, పుంగనూరు, కురబలకోట శీతల గిడ్డంగుల్లో నిల్వ చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధరలు ఆశించిన మేరకు ఉండడంతో కరిపులి కిలో రూ.170నుంచి 200లు, ఫ్లవర్ రూ.90 నుంచి 140ల వరకు విక్రయిస్తున్నారు. ఈ వర్షాల వల్ల చింతపండు తయారీకి అడ్డంకిగా మారిందని వ్యాపారులు వాపోతున్నారు.

# కలికిరిలో సబ్ కలెక్టర్ సుడిగాలి పర్యటన





**కలికిరి, డిసెంబరు 2, ప్రభాతవార్త:**
మండలంలో మంగళవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కల్యాణి కలికిరి మండలంలో పర్యటించారు. మండల కేంద్రంలోని సివిల్ సప్లైకి చెందిన స్టాక్‌పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిత్యావసరాల సరఫరాకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం చౌకదుకాణం 15వ షాపు పరిశీలించి కార్డుదారులకు అందుతున్న సరుకులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు అందించాలని డీలర్లను ఆదేశించారు. చౌకదుకాణాలు తరచూ తనిఖీ చేస్తామని ప్రజలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులు అందేలా తహసీల్దార్ హరికుమార్‌ను ఆమె ఆదేశించారు. అనంతరం మర్రికుంటపల్లె పంచాయతీలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే డిసెంబరు 16వ తేదీ పూర్తి చేయాలని రీ సర్వేలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సర్వే అధికారులకు సూచించారు. రీ సర్వే చేస్తున్న అధికారుల బృందం పనితీరుపై సబ్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రవిచంద్ర, తహసీల్దార్ హరికుమార్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు ప్రసాద్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలున్నా భార్యకు

# భరణం చెల్లించాల్సిందే

### (జమ్ము అండ్ కాశ్మీర్ అండ్ లఢఖ్ హైకోర్టు అట్ శ్రీనగర్ తీర్పు)

**బద్వేలు లీగల్, డిసెంబరు 02 ప్రభాతవార్త :**
భర్తకు వ్యక్తిగత ఆర్థిక బాధ్యతలు ఉన్నప్పటికీ అవి తన భార్యను పోషించుకోవాల్సిన ప్రాథమిక విధిని అధిగమించలేవని జమ్ము అండ్ కాశ్మీర్ అండ్ లడఖ్ హైకోర్టు అట్ శ్రీనగర్ వ్యాఖ్యానించింది. భార్యకు నెలకు రు.12 వేలు భరణం మంజూరు చేస్తూ ట్రయల్ కోర్టు, అప్పిలేట్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా భర్త పిటీషన్ దాఖలు చేయగా జస్టిస్ వినోద్ ఛటర్జీ కౌల్ ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ "అతడికి భార్య ఉంది, ఆమెను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత కూడా అతనిపై ఉంది, అప్పీలుదారు లేదా పిటీషనరుకు వ్యక్తిగతంగా ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అవి తన భార్యను పోషించడం అనే ప్రాథమిక విధిని అధిగమించలేదని చట్టం చెబుతోంది" అని ధర్మాసనం పేర్కొన్నది. గృహ హింస చట్టంలోని సెక్షన్-12 క్రింద గృహ హింస, మానసిక వేధింపులు, వరకట్న డిమాండ్లు, భరణం నిరాకరించడం వంటి నేరాలకు తన భర్త పాల్పడ్డారని భార్య పిర్యాదు చేసింది. రోజు వారీ అవసరాలను పేర్కొంటూ ఆమె మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరింది. ప్రాథమిక ఆధారాలను పరిగణన లోనికి తీసుకున్న ట్రయల్ కోర్టు నెలకు 12 వేలు రూపాయలు భార్యకు చెల్లించాలని ఆ భర్తను ఆదేశించింది. జమ్మూ అండ్ కాశ్మీర్‌లో ఓ డిపార్టుమెంటులో పనిచేస్తున్న భర్త తన నికర జీతం 34 వేలు రూపాయలు మాత్రమే నని, పైగా తల్లిదండ్రులు మరియు అవివాహిత తోబుట్టువుల బాధ్యత కూడా తన మీదే ఉందని పేర్కొంటూ అభ్యంతరాలు దాఖలు చేయగా అప్పిలేట్ కోర్టు తిరస్కరించింది. "చట్టంలోని నిబంధనల ప్రకారం అన్ని అంశాలను ట్రయల్ కోర్టు, అప్పిలేట్ కోర్టు రెండూ వివరంగా చర్చించాయి, వాటి నిర్ణయాలలో ఎటువంటి జోక్యం అవసరం లేదు" అని ధర్మాసనం అభిప్రాయపడుతూ భర్త దాఖలు చేసిన పిటీషన్‌ను తే.03.7.2025 దీన కొట్టివేస్తూ ఈ తీర్పును వెలువరించింది. (నవీద్ బషీర్ వాణి ఎదిరి వర్మా బషీర్ మరియు ఇతరులు కేసు నెం.సియం(యం) నెం.117/2025.)

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి



**లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 03, ప్రభాత వార్త**
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి కొండారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోనంపేట గ్రామ సచివాలయంలో సైబర్ నేరాలు, దొంగతనాల, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కెవి కొండారెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ కేశవయ్య సచివాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల సంక్షేమ హాస్టళ్లు

# ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ఆదర్శం కావాలి



**పులివెందుల డిసెంబర్ 2 ప్రభాత వార్త :**
పులివెందుల సంక్షేమ హాస్టళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ఆదర్శం కావాలి అని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందుల ఆర్ అండ్ బి వసతి గృహం లో ఎస్సీ ఎస్టీ, బిసి హాస్టళ్లకు చెందిన 22 మంది వార్డెన్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహాస్టళ్ల లో జరుగుతున్న తప్పులు సరిదిద్దుకోవాలి అని సూచించారు. విద్యార్థుల సంక్షేమ విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు.అన్ని హాస్టళ్లలో వచ్చిన సమస్యలను ఒక్కో వార్డెన్ నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, సమయానుసారం ఆహార సరఫరా, అవసరమైన మరమ్మతులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో హాస్టళ్ల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృత విద్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2 ప్రభాత వార్త**



కడప జిల్లా ప్రొద్దుటూరు ప్రాంతంలో సంస్కృత (గీర్వాన) విద్యాభివృద్ధి కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో గీర్వాన జూనియర్ కళాశాల, గీర్వాన పట్టభద్ర కళాశాల, గీర్వాణ ఉన్నత పట్టభద్ర కళాశాల మరియు సంస్కృత ఉపాధ్యాయ శిక్షణా కళాశాల లను తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్థాపించ వలసిందిగా టీటీడీ బోర్డు ఈవో, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డిని ప్రొద్దుటూరుకు చెందిన సంస్కృతి స్వచ్ఛంద సంస్థ తరపున సంస్థ ప్రధాన కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి తిరుపతిలో కలిసి వినతి పత్రం అందించారు. టీటీడీ ఈ కళాశాలలను స్థాపించడం వలన సంస్కృత భాష పై కొత్త తరాలకు ఎంతో జ్ఞానాన్ని అందించగలమని ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ సభ్యులైన రమ ణ, మధు, షేక్ షా పాల్గొన్నారు.

## సభావనంలో శిక్షణా కార్యక్రమం



**పెండ్లిమర్రి, డిసెంబరు 2, ప్రభాతవార్త:**
సుస్థిరత అభివృద్ధి లక్ష్యాలు, ఎల్ఎస్‌డీజీఎస్‌పై పెండ్లిమర్రి మండల ప్రజా పరిషత్ సభాభవనం నందు మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు మరియు గ్రామ పంచాయతీ సర్పంచులకు, డివిజనల్ స్థాయిలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామసుబ్బారెడ్డి, సర్పంచులు, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మశాస్త్రస అయ్యప్పస్వామి గ్రామోత్సవం



**పెండ్లిమర్రి, డిసెంబరు 2, ప్రభాతవార్త:**
మండలంలోని వెల్లటూరు గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం పరిధిలో మంగళవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి 6వ గ్రామోత్సవ మహోత్సవం కీ.శే.వడ్డెమాని నాగ మల్లారెడ్డి గురు స్వామి ఆశీస్సులతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప భక్త బృందం కమిటీ ఆధ్వర్యంలో కేరళ మంగళ వాయిద్యాల కిట్టు ఈవెంట్స్ విజవాడ కోలాటం కిట్టు వాకర్స్ రాజమండ్రి బృందావనం అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. అనంతరం అయ్యప్ప స్వామి ఊరేగింపు మొదటిసారి మాల వేసిన కన్నె స్వాములు కలిశాలు ఎత్తుకొని స్వామియే శరణం అంటూ శరణు ఘోష చేసుకుంటూ ఆ గ్రామమంతా చిన్నారులు మహిళలు దీపాలు చేతిలో పట్టుకొని ఆ గ్రామమంతా భక్తి గీతాలు ఆలపించారు. చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు కేవీ వీ రమణారెడ్డి, సుబ్బరాయుడు, ఆదినారాయణరెడ్డి, పరమేష్, దాసరి శీను, మల్లికార్జున, గోపాల్, గురు స్వాములు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## కంచాలమ్మ చెరువుకు జలహారతి



**రాయచోటి, డిసెంబర్ 02 ప్రభాతవార్త**
రాయచోటి పట్టణ పరిధిలోని పట్టణానికి ఎగువ భాగాన ఉన్న కంచాలమ్మ గండి చెరువుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా నీటితో చెరువులు, కుంటలు కళకళలాడుతున్నాయన్నారు. నీరు సంవృద్ధిగా రావడంతో గ్రామస్తులు, రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ మొదటి వార్షికోత్సవం

**గోపవరం. డిసెంబర్ 2 ప్రభాతవార్త.**



నెల్లూరు రోడ్ యందు నూతన ఆలయం నిర్మించిన ప్రతిష్ట చేసిన శ్రీ విజయ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి మరియు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం ప్రతిష్ట తిథి నక్షత్రం మార్గశిర శుద్ధ ద్వాదశి అయిన 02 డిసెంబర్ 2025 న వేదపండితులు బ్రహ్మశ్రీ రాయిపెద్ది సుబ్బరామ శర్మ, బ్రహ్మశ్రీ అయిలావరుల శివకుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహ వాచనం, మాతృకా పూజ,పంచ గవ్యం,రక్షా బంధనం,కళశ స్థాపన, అభిషేకాలు, అర్చనలు, మంగళ హారతి మొదలైన కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. ప్రతిష్ట తేదీ అయిన 12న భారీ ఎత్తున ఏకశిల పడిమెట్టు పూజ మరియు సాంస్కృతిక కార్యక్రమములు జరుగుతాయని తెలిపారు. పూజా కార్యక్రమముల తదుపరి తీర్థ ప్రసాదం మరియు శ్రీ దొంతంశెట్టి జయకుమార్ ఆధ్వర్యంలో ఆలయమునకు విచ్చేసిన స్వాములకు, భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు శ్రీ సముద్రాల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీ యంగళ జయ సుబ్బా రెడ్డి, కొప్పరపు ప్రభాకర్, కొండపల్లి వెంకట సుభాష్, సంఘం సభ్యులు మరియు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



## మహిళలు-పిల్లల భద్రత కోసం శక్తి యాప్




**బద్వేలు అర్బన్, డిసెంబర్ 2 , ప్రభాతవార్త**
కడప జిల్లా లక్ష్మీపాలెం గ్రామంలో ఎస్వీ బీవీఆర్ వ్యవసాయ కళాశాల విద్యా ర్థులు మహిళలు మరియు పిల్లల భద్రత కోసం రూపొందించిన "శక్తి యాప్"పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా రక్షణ, అత్యవసర పరిస్థి తుల్లో వెంటనే సహాయం అందించడం ఈ యాప్ ప్రధాన లక్ష్యమని కాలేజీ అసోసియేట్ డీన్ ఎం.ఎల్.ఎన్. రెడ్డి తెలిపారు. విద్యార్థులు గ్రామంలోని మహిళలు, యువతులకు శక్తి యాప్ డౌన్‌లోడ్ విధానం, రిజిస్ట్రేషన్, అత్యవసర ఎస్ ఓ ఎస్ బటన్ ద్వారా పోలీసులకు తక్షణ సమాచారం చేరే విధానం గు రించి వివరించారు. అదనంగా, యాప్ ద్వారా లొకేషన్ షేరింగ్, హెల్ప్‌లైన్ నెంబర్లు, మహిళా హక్కులపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ. రమ్య మాట్లాడుతూ,"ప్రతి మహిళా, ప్రతి యువతి ఈ యాప్‌ను తప్పనిసరిగా ఉపయోగిస్తే అత్యవసర సందర్భాల్లో రక్షణ మరింత వేగంగా అందుతుంది" అని సూచించారు. గ్రామ సర్పంచ్ మరియు స్థానిక నాయకులు విద్యార్థుల అవగాహన కార్యక్రమాన్ని అభి నందిస్తూ, మరింత మంది మహిళలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ భద్రతను పెంపొందించుకోవాలని కోరారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

### మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు

**బద్వేల్ అర్బన్. డిసెంబర్ 02 ప్రభాతవార్త :**
నేడు బద్వేలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్స్నవ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజా బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కె,వి సుబ్బారావు, మాజీ ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు వైభవ్ ప్రసాద్, సగల సురేష్ బాబు,వైస్ ప్రెసిడెంట్లు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం 8:30కు ఆంజనేయ నగర్ లోని కొలిశెట్టి నాగరాజ స్వగృహం వద్ద పలువురికి అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగిందని అనంతరం అక్కడినుండి పలువురు ఆర్యవైశ్యులతో కలిసి బైక్ ర్యాలీగా ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ వద్దకు వెళ్లి అక్కడ ప్రమాణస్వీకారం మహోత్స వంలో





పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతం లోని ఆర్యవైశ్యులందరూ కూడా ఈ ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పలువురికి ఆహ్వానం పలికారు

# కడప బాలోత్సవం 3.0 విజయాలు సాధించిన శ్రీ నలంద విద్యార్థులు

**సిద్ధవటం డిసెంబర్ 2 ప్రభాతవార్త**
నవంబర్ 29 30 తేదీలలో కడప జిల్లాలో బాలోత్సవం వివిధ రకాల పోటీలలో శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు అనేక బహుమతులు సాధించారు అని పాఠశాల ఏవో వెంకటేష్ తెలిపారు. ఆయనమాట్లాడుతూ కడప మూడవ బాలోత్సవం నిర్వహించిన పోటీలలో శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు 8 బహుమతులు గెలుపొందారు అన్నారు. సీనియర్స్ డ్రాయింగ్ విభాగంలో 9వ తరగతికి చెందిన బి. శ్రీలక్ష్మి ప్రథమ బహుమతి, జూనియర్స్ విభాగంలో తెలుగు వ్యాసరచన పోటీలో ఎనిమిదవ తరగతికి చెందిన శ్రీజ ప్రథమ బహుమతి, ఆంగ్ల వ్యాసరచన విభాగంలో ఏడవ తరగతికి చెందిన ఏ. వెంకట ప్రణవి, సబ్ జూనియర్ విభాగం మెమొరీ టెస్ట్ లో నాలుగవ తరగతికి చెందిన జి. ప్రదీప్ ప్రథమ స్థానం,సీనియర్స్ విభాగంలో వక్తృత్వపు పోటీల్లో 9వ తరగతికి చెందిన కే .హేమ శ్రీ తృతీయ స్థానం సాధించారు. అలాగే తెలుగు రైమ్స్ విభాగంలో మూడవ తరగతికి చెందిన వీ.రిశ్మిత తృతీయ బహుమతి, సీనియర్స్ విభాగంలో మోనో యాక్షన్ విభాగంలో 9వ తరగతికి చెందిన బి. శ్రీలక్షి తృతీయ స్థానం అలాగే స్టోరీ రైటింగ్ విభాగంలో 9వ తరగతికి చెం దిన కే హేమశ్రీ తృతీయ స్థానం సాధించారు అని తెలిపారు.

## బయనపల్లి చెరువుకు జలకళ

**బద్వేలు రూరల్, డిసెంబర్ 2, ప్రభాతవార్త**
ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ దాటికి బద్వేల్ మండలంలోని బయనపల్లి చెరువు కు నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల పంటలు పండక పొలాలు బిల్లుగా మారిన నేపథ్యంలో ఇటీవల కురిసిన వర్షాలు దాటికి చెరువులోనికి నీరు రావడంతో స్థానికులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రెండు దఫాలుగా పంటలు పండించుకునే అవకాశం కూడా ఉందని అంటున్నారు.



## బాలోత్సవం - 2025లో అద్భుత ప్రతిభ

### 20 విభాగాల్లో ఘన విజయం..

**వేంపల్లె: డిసెంబర్ 02 (ప్రభాతవార్త):**
కడప నగరం మరియాపురం లోని సెయింట్ జోసెఫ్స్ బాలికల పాఠశాల వేదికగా నవంబర్ 29 మరియు 30 తేదీలలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలోత్సవం - 2025 పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారు. అకాడమిక్ మరియు సాంస్కృతిక విభాగాల్లో తమ ప్రతిభను చాటుకొని పలు విభాగాల్లో మెరిసి పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 6000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలకు తమ పాఠశాల నుండి 120 మంది విద్యార్థులు 24 విభాగాల్లో పోటీ చేయగా, వారిలో 20 విభాగాల్లో అద్భుత విజయాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్, దేశభక్తి గీతాలు, డ్రాయింగ్, మట్టితో బొమ్మలు, స్టోరీ టెల్లింగ్, రైమ్స్, క్లాసికల్ డాన్స్, ఫాన్సీ డ్రెస్, వ్యాస రచన, బెస్ట్ ఫ్రం వేస్ట్, కార్టూన్ డ్రాయింగ్, మెమొరీ టెస్ట్ తదితర విభాగాల్లో విద్యార్థులు తమ కళా నైపుణ్యాలను చాటుకున్నారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ విజయాల కోసం శ్రమించిన విద్యార్థులను, మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను ఆయన అభినందిస్తూ భవిష్యత్తులో కూడా తమ పాఠశాల విద్యార్థులు చదువులో, క్రీడల్లో, సాంస్కృతిక విభాగాల్లో రాష్ట్ర స్థాయి - జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధిస్తారని హర్షం వ్యక్తం చేశారు.



విద్యార్థులతో కరెస్పాండెంట్ చక్రపాణిరెడ్డి